సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

ఘనంగా లక్ష్మీగణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో వరసిద్ధి వినాయక మహోత్సవాలను పురస్కరించుకుని శనివారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నగర ప్రధాన కార్యదర్శి సంగ్రాన నూకరాజు కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంతాల భక్తులు హాజరయ్యారు.

పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నేడు

అగనంపూడి: పీఆర్‌టీయూ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.గోపీనాథ్, సీహెచ్.పెద్దినాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు విశ్వేశ్వరరావు తెలిపారు. అనకాపల్లి నరసింగరావుపేటలోని నారాయణ స్కూల్ (రామచంద్ర థియేటర్ వెనుక) ఆవరణలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న సమావేశంలో మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ



కార్మికులకు చీరలు అందిస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకకు చెందిన మోటూరి నూకయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 79, 85 వార్డులకు చెందిన పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. పెదమడకకు చెందిన మాజీ సర్పంచ్ మోటూరి నూకయ్య, ఆయన కుమారుడు గంగరాజుల వర్ధంతి సందర్భంగా మోటూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోటూరి వెంకటరమణ ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నెల్లి శ్రీనివాసరావు, మడుగుల నరసింగరావు, ఎం.శ్రీను, ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం



దాతకు బాండ్ అందజేస్తున్న పీఆర్‌వో నాయుడు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి శనివారం గాజువాకకు చెందిన బి.శ్యామ్‌కుమార్ అనే దాత లక్ష 116 రూపాయిలు అందజేశారు. సింహగిరిపై మే ఐ హెల్ప్ యు కేంద్రంలో దేవస్థానం తరఫున పీఆర్‌వో నాయుడు దాతకు బాండ్ అందజేసి స్వామివారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది దాసరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరీ



కీర్తనలను ఆలపిస్తున్న జమునారాణి

గాజువాక : వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సింహగిరి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కచేరీ ఆహూతులను అలరించింది. అకాడమీ వ్యవస్థాపకురాలు కె.జమునారాణి ఆలపించిన కీర్తనలు భక్తులను పరవశింపజేశాయి. కార్యక్రమంలో మౌనిక, కల్యాణి, సుగుణ, శైలజ, బాలు తదితరులు సంగీత సహకారం అందించారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
✆ 7997958388, 9912440606

ప్రగతి వీచిక



దశమికొండలో నిర్మించిన రక్షణ గోడ



ఎల్‌బీఎస్ నగర్‌లో మెట్ల మార్గం



తోకాడ-ఎల్వీనగర్ సీసీ డ్రెన్



కొండవాలు ప్రాంతంలో సీసీ రోడ్

- 70వ వార్డులో విస్తృతంగా అభివృద్ధి పనులు
- స్థానికుల హర్షాతిరేకాలు

ఫోకస్
వార్డు : 70
కార్పొరేటర్ : ఉరుకూటి చందు
అభివృద్ధి నిధులు: రూ.5 కోట్లు

గాజువాక : జీవీఎంసీ పాలకవర్గం అభివృద్ధికి పెద్దపీట వేసింది. అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తోంది. ప్రతీ వార్డుకు కోట్ల రూపాయల్లో నిధులను మంజూరు చేయడంతో ఇప్పటికే అనేక పనులు పూర్తయ్యాయి. మరికొన్ని నిర్మాణ దశలో, ఇంకొన్ని టెండరు దశలో ఉన్నాయి. గాజువాకలోని ఒక్క 70వ వార్డులోనే సుమారు రూ.5 కోట్ల వ్యయంతో వివిధ వసతులను అందుబాటులోకి తెచ్చింది. దశాబ్దాల నాటి సమస్యలు పరిష్కారం, తమ ప్రాంతాల్లో వసతులు కల్పించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పూర్తయిన పనులు

- రూ.20 లక్షలతో ఎల్‌బీఎస్ నగర్‌లో, రూ.10 లక్షలతో దశమికొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణం
- రూ.70 లక్షలతో తోకాడ నుంచి ఎల్‌వీ నగర్ వరకు కాలువ నిర్మాణం
- రూ. 50 లక్షలతో డ్రైవర్స్ కాలనీ కొండ చుట్టూ కాలువ నిర్మాణం
- రూ.15 లక్షలతో ఎల్‌బీఎస్ నగర్ కొండవాలు ప్రాంతంలో మెట్ల మార్గం
- రూ.11 లక్షలతో ఎల్వీ నగర్‌లో ఇంటర్నల్ డ్రైన్ల నిర్మాణం
- రూ.20 లక్షలతో చిట్టినాయుడు కాలనీ, దశమి కొండ కాలనీ కొండవాలు ప్రాంతంలో మెట్ల మార్గం
- రూ.20 లక్షలతో డ్రైవర్స్ కాలనీ కొండవాలు ప్రాంతంలో మెట్ల మార్గం
- రూ.20లక్షలతో చట్టివానిపాలెంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం
- రూ.20 లక్షలతో డ్రైవర్స్ కాలనీ బీటీ రోడ్లు నిర్మాణం
- రూ.10 లక్షలతో చిట్టినాయుడు కాలనీ బీటీ రోడ్డు నిర్మాణం
- రూ.20 లక్షలతో ఎర్రగెడ్డ కాలనీ, శ్రామికనగర్ ప్రాంతాలకు 200 ఎంఎం డయా సామర్థ్యంతో వాటర్ పైప్‌లైన్ నిర్మాణం

జరుగుతున్న పనులు

- రూ.20 లక్షలతో చట్టివానిపాలెం శ్మశానవాటిక అభివృద్ధి
- రూ.15 లక్షలతో ఎర్రగెడ్డ కాలనీలో మల్టీ పర్పస్ హాల్ నిర్మాణం
- నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రూ.49 లక్షలతో ఎల్‌బీఎస్ నగర్ ప్రాథమిక పాఠశాల భవనం, రూ.29 లక్షలతో చిట్టినాయుడు కాలనీ పాఠశాల భవనం, రూ.10 లక్షలతో చట్టవానిపాలెం పాఠశాల, రూ.16 లక్షలతో శ్రామికనగర్ పాఠశాల భవనాల అభివృద్ధి.

మరిన్ని అభివృద్ధి పనులు

- రూ.20 లక్షలతో ఎర్రగెడ్డ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పనులను ప్రారంభించాల్సి ఉంది.
- రూ.16 లక్షలతో చిట్టినాయుడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.
- రూ.18.32 లక్షలతో ఎల్వీనగర్, శ్రీనివాసనగర్, ఎర్రగెడ్డ కాలనీలలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాల్సి ఉంది.
- చిట్టినాయుడు కాలనీలో రూ.30 లక్షలతో చేపట్టాల్సిన మినీ కల్యాణ మండపం నిర్మాణం టెండర్ దశలో ఉంది.

మౌలిక వసతులకు ప్రాధాన్యం



వార్డులో ఇప్పటివరకు రూ.5 కోట్లకు పైగా ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేశాం. మరికొన్ని పనులు నిర్మాణంలో ఉన్నాయి. ఇంకా కొన్ని టెండరు దశలోను, ఇంకొన్ని ప్రారంభం కావాల్సిన దశలోను ఉన్నాయి. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సహకారంతో వార్డులో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశాం. ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తాం.
– ఉరుకూటి చందు, వార్డు కార్పొరేటర్

రక్షణగోడ నిర్మించడంతో నిశ్చింతగా ఉంటున్నాం



కొండవాలులో నివాసం ఉంటున్నాం. వర్షం వస్తే కొండ చరియలు ఎక్కడ పడతాయోనని భయంగా ఉండేది. గతంలో తుఫాన్‌కు ఈ ప్రాంతంలో ఆ ప్రమాదం కూడా జరిగింది. ఈ విషయాన్ని స్వయంగా చూసిన కార్పొరేటర్ మా సమస్యపై స్పందించారు. వెంటనే మాకు రక్షణ గోడ నిర్మించారు. ఇప్పుడు మాకు ధైర్యంగా ఉంది. – రాజేశ్వరమ్మ, డ్రైవర్స్ కాలనీ

వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన



వినియోగదారుల హక్కుల పోస్టర్ ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం ఆంజనేయ

అక్కిరెడ్డిపాలెం: వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థి దశ నుంచే తెలుసుకోవడం అవసరమని 68వ వార్డు మింది జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి.వి.ఎస్.ఎస్.ఎస్.ఆంజనేయ అన్నారు. వినియోగదారుల క్లబ్‌లపై పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ వినియోగదారుడు వస్తువులను కొనేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. వస్తువుల నాణ్యత, తయారీ తేదీ, వస్తువు వాడకం గడువు ముగింపు, ఖరీదు, వస్తువు కొన్న రసీదు తీసుకోవడం వంటి అంశాలను వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కుల పరిరక్షణ పోస్టర్‌ను హెచ్‌ఎం ఆవిష్కరించారు. 2019 వినియోగదారుల హక్కుల గురించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి హెచ్.ఎస్.రామకృష్ణ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, సమాజ హిత వ్యవస్థాపకుడు కె.వి.ఎ స్.నరసింహం, సోషల్ అసిస్టెంట్ రమణ, స్టూడెంట్స్ కన్జూమర్స్ క్లబ్ గైడ్ టీచర్ త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి హైస్కూల్‌లో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. 'శాంతికై ధైర్యంగా కలలు కనండి' అంశంపై అగనంపూడి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ ఎం.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ధైర్య సాహసాలతో ప్రపంచ శాంతి కోసం ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గుదే సుశీలా గజేంద్రరావు, ఎం.జగదీష్, ఆడారి వెంకటకృష్ణ కిడిమి హనుమంతురావు, బత్తుల కాళిదాస్, ఎం.మస్తాన్‌రెడ్డి, గురు గోవిందరావు పాల్గొన్నారు.

246 మందికి ఉచిత దంత పరీక్షలు



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గాజువాక : కొల్లా బుచ్చిరాజు, పార్వతి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మెగా దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గీతం డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో కొత్త గాజువాక మార్కెట్ కూడలిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 246 మందికి ఉచితంగా దంత వైద్య సేవలను అందించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు పీపీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు కొల్లా గుప్త, నంబూరి జగన్నాథం, సతీష్, వైద్యులు సంతోష్ కుమార్, ప్రవల్లిక, హర్షిత, మేఘ తదితరులు పాల్గొన్నారు.

గంగ ఒడికి.. పార్వతీ తనయుడు

ఘనంగా గణపతి నిమజ్జనోత్సవం



గణపతిని పురవీధుల్లో ఊరేగిస్తున్న దృశ్యం

పెదగంట్యాడ: గణపతి అనుపు ఉత్సవాలను మండలంలో శనివారం వైభవంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఈ నెల 18న కొలువుదీరిన గణనాథునికి ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశారు. జీవీఎంసీ 76వ వార్డు నడుపూరు బోయవీధిలో వాల్మీకి బోయ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడి అనుపు ఉత్సవం మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల నడుమ సాగింది. కోలాటాలు, సాము గరిడీలు, నేల వేషాలు, డీజే మధ్య ఘనంగా గణపతిని ఊరేగించారు. అనంతరం అప్పికొండ తీరంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాముల ఉమామహేశ్వరరావు, పల్లం గోపీ, పల్లం గిరి, ఈర్ల భార్గవ్ వాల్మీకి బోయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కొనసాగింపునకు వినతి

అగనంపూడి: విశాఖ – విజయవాడ మధ్య నడుస్తున్న ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (డబుల్ డెక్కర్)కు దువ్వాడలో హాల్ట్ కొనసాగించేందుకు చొరవ తీసుకోవాలని విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణను దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.జాషువా, కె.ఈశ్వర్ వినతి పత్రంలో కోరారు. ఉదయ్ ఎక్స్‌ప్రెస్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఒకే సమయంలో నడుపుతుండడంతో ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌కు దువ్వాడ నుంచి ఆదాయం తగ్గిందనే కారణంగా హాల్ట్‌ను ఉపసంహరించుకుంటున్నట్టు అధికారులు ప్రకటించడంతో ఈ ప్రాంతీయులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంత ప్రయాణికులకు అనువుగా ఉన్న ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఉదయ్ ఎక్స్‌ప్రెస్ కొనసాగేలా చర్యలు తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

కృష్ణారావుకు కార్మిక సంఘాల నివాళి



కృష్ణారావుకు నివాళి అర్పిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ఉక్కునగరం: ఇటీవల మరణించిన స్టీల్‌ప్లాంట్ ఏఐసీటీయూ ప్రధానకార్యదర్శి ఎస్.కృష్ణారావుకు స్టీల్‌ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు నివాళి అర్పించారు. సెంట్రల్ స్టోర్స్ కూడలి వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్మిక నాయకునిగా కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు. స్టీల్‌ప్లాంట్ ఏఐసీటీయూ అధ్యక్షుడు చిత్రాడ సన్యాసిరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కె.ఎస్.ఎన్.రావు, జె.అయోధ్యరామ్, కారు రమణ, కె.దాలినాయుడు, బి.డేవిడ్, ఎస్.ఎ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీకి సహస్ర గులాబీ పుష్పార్చన



అక్కిరెడ్డిపాలెం: శీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో స్వామి వారికి శనివారం విశేష పూజలు చేశారు. సాయంత్రం తిరుమలేశునికి గులాబీలతో సహస్ర నామార్చన, చామంతులతో విశేష అలంకరణ చేశారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం ట్రస్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

1న యూటీఎఫ్ స్వర్ణోత్సవ సభలు

కూర్మన్నపాలెం: విజయవాడలో అక్టోబర్ 1న నిర్వహించనున్న యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెంలోని ఉక్కు కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.కె. పరశురామ్, కె.వి.ప్రసాద్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

● గణనాథుడికి దీపాంజలి



గణేశ ఉత్సవాల్లో భాగంగా 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం వద్ద గల పంచవటిలో గణనాథుడి సన్నిధిలో దీపార్చన చేశారు. పంచవటి హౌస్ ఓనర్స్ అసోసియేషన్ (పోవా) ఆధ్వర్యంలో గణేశుడి ఆకృతిలో రంగవల్లికను తీర్చిదిద్ది దీపారాధన నిర్వహించారు. మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. – అక్కిరెడ్డిపాలెం

గౌరీ సుతుడికి లక్ష పుష్పార్చన



పుష్పాల నడుమ వినాయకుడు



పుష్పార్చనలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని సంపత్ వినాయక ఆలయంలో శనివారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు. గ్రామాభివృద్ధికి అవరోధాలు లేకుండా చూడాలని.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని స్వామిని ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేంద్రానికి కనువిప్పు కలిగే వరకు ఉద్యమం



954వ రోజు దీక్షలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: ప్రభుత్వ రంగ సంస్థల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా చేపట్టిన దీక్ష కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే వరకు ఆగదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద కొనసాగుతున్న రిలే దీక్షలు శనివారం నాటికి 954వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష శిబిరంలో సంస్థకు చెందిన పలువురు కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వరంగ పరిశ్రమల కారణంగా దేశంలో ఆర్థికాభివృద్ధి జరిగిందన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం పునరాలోచించాలని కోరారు. కార్యకమంలో పోరాట కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో ఇస్లాంపేట విద్యార్థుల సత్తా



విజేతలతో హెచ్‌ఎం ప్రమీల తదితరులు

పెదగంట్యాడ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాజువాక నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-14, అండర్-17 బాలురు, బాలికల విభాగంలో 34మంది విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించనున్న పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రమీల తెలిపారు. మండల, నియోజకవర్గస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్‌ఎం, పీఈటీ నరసింహమూర్తి, బి.శిరీష అభినందించారు.

గణపతి సన్నిధిలో అన్న సమారాధనలు



వడ్లపూడి వద్ద అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న తిప్పల దేవన్‌రెడ్డి



85వ వార్డులో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న ఇల్లపు ప్రసాద్



75వ వార్డులో అన్నప్రసాదం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తిరెడ్డి, చింతలపూడి

కూర్మన్నపాలెం : వినాయక మహోత్సవాల్లో భాగంగా 87వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద శనివారం అన్నసమారాధనలు నిర్వహించారు. కణితి ఎరుకులవీధి, పాతవడ్లపూడి, రాజుపాలెంలో, వడ్లపూడిలో మహోత్సవాలకు గాజువాక వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరై స్వామికి పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన ప్రారంభించారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీలో ఆదియాత్ర యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య ప్రారంభించారు. నాయకులు పాల్గొన్నారు.

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు కొండయ్యలసచిన ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గణేశ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధనను జేసీఎస్-2 కన్వీనర్ ఇల్లపు ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో జనని సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వింధుల వెంకటరమణ, నాయకులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: 69వ వార్డు ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ప్రారంభించారు. 3 వేల మందికి పైగా అన్నసమారాధనలో పాల్గొన్నారు.

- 77వ వార్డు పిట్టవానిపాలెం, దేవాడ గ్రామాల్లో గణపతి మండపాల వద్ద నిర్వహించిన అన్న దాన కార్యక్రమాలను 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ప్రారంభించారు.
- 76వ వార్డు నడుపూరులో వాల్మీకి బోయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధనను వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ప్రారంభించారు.



77వ వార్డులో అన్నప్రసాదం వడ్డిస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి



ఎస్సీ కాలనీలో అన్నసమారాధన ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గోవిందరెడ్డి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
గాజువాక
✆ 9912222749, 9705347420
Office mail : sakshiadvtvsp@gmail.com